సోఁకు డల్లసనాన్ప్యసి కే చూపవలయు, భామ నని పల్కె నా సత్యభామ నగుచు.

క. ఈలీల నుండి మన మిటు, మేలము లాడంగ నేమి మిడిమేలమొ యం
చాలో సత్య సుభద్రహి, తాళుల కినుమంత యీఁగహాస్యముఁ దెల్పెన్. 36

క. గుసగుసలఁ బోయి వలపుల, కినుమస లని తెలిసి గసికకిసలయపాణుల్
బిసకిసలకునుమసరము, వెసవసలక తెచ్చి శిశిరవిధిలాంలసలై. 37

శా. పన్నీటన్ జలకంబు లార్చి చలువల్ పైఁ గట్టఁగా నిచ్చి మే
న న్మందారఁగఁ జందనం బలఁది వినాన్నిణంబుగాఁ గప్పురా
న న్నామం బిడి కొమ్ముడిన్ సిరిసరంబుల్ నించి హారావళుల్
చన్నుంగొవలఁ దార్చి రప్పుడు చెలుల్ చంద్రాస్యకు న్నేర్పునన్. 38

సీ. తోఁటె మధువ్రతంబులకు దండము పెట్టి, మకరంద మదగబింబమునఁ బల్కెఁ
జెలి గంధవహున కంజలిఁ జేసి సెత్తావి, పుష్పగుచ్ఛ లుగోజమున నమర్చె
నాళి బిసాహారపాళికిఁ బ్రణమిల్లి, నవమృణాళములు బాహువులఁ గూర్చె
సకి గెందలిరుదిండులకు వందన మొనర్చి, చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చె

తే. సరగ నిటు లందఱును మీ ప్రసాద మనుచుఁ, బంచసాయకదేవతాబలము నెల్లఁ
వేఁడికొని తగినట్లు కావించి రపుడు, చంచలాక్షికి శిశిరోపచారవిధులు. 39

తే. కలయఁ బన్నీరు చిలికి శ్రీగంధ మలఁది
విరులు పైఁ దార్ప నపు డోర్పఁ దరుణిమేటి
మగని నరు గెల్వ నలరాచమాసటేఁడు
పూజ సేసినయగ్గజరాజ మనఁగ. 40

ఉ. అంగనకుబ్బచన్నుఁగుటిందపు మేలివసిందికుండలం
బొంగఁ దోడంగె జొబ్బిలఁగఁ బూసినగంధము తాపవహ్ని సం
పంగికటారిదొరనకుఁ బాలును బియ్యము లేనిపొంగలో
పొంగ లటంతు సయ్యాలరుఁబోఁడులు నాఁడు గేలి సేయఁగన్. 41

పంచచామరము. మెఱుంగుఁబోఁడి కిల్లు చల్వ మేర మీఱఁ జేసినం
గుఱుంగిటన్ నిలుంగరాక కూర్మి వచ్చె హెచ్చఁగాఁ

బగలు మీఱంగఁ బాంథకోటుల బాధ వెట్టుచు నుండు నీ
తోఁగ తగుల్ విడనింటిబోయకుఁ దోడు వచ్చినవాఁడపో 64

క. మకరందరసముఁ జిల్కెడు, చికిలిలకోరీలు చెఱకుసింగిణివిల్లుం
బ్రకటించినము నిగ యేమో, మకరాంకుఁడు సేఁదుసగలు మానఁడు చెలియా. 65

చ. చిడిముడిపాటుతోఁ జెఱకుసింగిణిఁ బూని మధుప్రియత్వమే
ర్పడుగతిలాస్త్రు లున్నహరిపైని గసుక్కున నెక్కి యుక్కునన్
వేడలెడుచందుఁ జూచి తమి సేఁదిదిగో వధ మాచరించుఁ బెం
పడరి లతాంగి వచ్చెతుఁ గోఁగిప యమ్మదనుండు చూడఁగన్. 66

తే. అనినఁ గనుండు మనకు శోభనైనవాఁడు, తోయజరాతి మనుజాలతో బ్రివ రాఁడు
కాముతూపులు వెండు బ్రికఁ గట్టఁబడును, భామ యేటికి నూరక జలదరింప. 67

తే. అనుచు నూఱడఁ బలికెఁ దత్ప్రాణసఖులు, దేవకీదేవి కీమాట దెల్ప కున్నఁ
గా దనుచుఁ జేరి చెలియున్న గాదదలిఁ, గంతయాటమున్న తెలిపి మురాంతకుండు

ఉ. తల్లిని దండ్రి నాత్మజులఁ దమ్ముల గమ్మని యేకతంబుగం
దల్లకిరీటియున్న తెఱఁగందును భద్రకు నైనమోహమున్
దెల్లము సేసి మున్ మనమదిం గలయట్లనె యయ్యె నంచు రం
జిల్లి హలాయుధుం డెఱుఁగఁ జేయఁగ రాదు గదా వివాహమున్. 69

క. తనశిష్యుం డని దుర్యో, ధనునకు నీవలచి సమ్మతం బడఁ డటు గా
వున నిందుకుఁ బశుపతిపూ, జన మని యొక టిపుడు గద ప్రశస్తం బయ్యెన్. 70

చ. ఇరువదినాల్గు రేపుమొదలింగుధరోత్సవలీల లచ్చటన్
జరిగెడు నేఁటి కెన్మిదవనాఁటికిఁ బెండ్లిముహూర్త మవ్వధూ
వరులకుఁ దెల్పి నల్వుఁడు వివాహవిధుల్ హలి గానకుండఁ దీ
వరమున లగ్నవేళ కిటు వత్తు నటంచు నమర్చె దేవకిన్. 71

క. అంతటఁ బశుపతిపూజకు, నంతటఁ జాటంగఁ బనిచె హరి యరిగెఁ బ్రబలం
బాంతకు వనుదేఘని ము, న్నంతర్ద్వీపమున కేగు మని యాదవకన్. 72

క. యదువృష్ణిభోజకులజులు, గదలి రపుడ నేగాలికామణిభూషా
మృదులపరిధానపరిమళ, ముదితమహైశ్వర్యధుర్యవిభవోన్నతులై. 73

ఉ. ఈగతి నంతరీపమున కెల్లజనంబులతోడ నేఁగి యం
దాగమవేద్యశాలికి నతామరపాళికి నిందుమౌళికిం
ద్యాగము భోగముం జెలులయాటలు పాటలు నిత్యకృత్యమై
సాగఁగఁ జూచు చుండి రల శౌరియు సీరియు సంభ్రమంబునన్. 74

తే. అంత నిచ్చట ద్వారకయందు దేవ,కీసతీమణి తాను రుక్మిణియుఁ బెండ్లి
పెద్దలై యర్జును సుభద్రఁ బెండ్లికొడుకుఁ, బెండ్లికూఁతును జేయనపేక్ష జెలఁగి.
ఉ. కట్టిరి మంచిలగ్నమునఁ గంకణముల్ కలపంజరంబులం
బెట్టిరి మేనులన్నలుఁగు మేలిమృగీమదకుంకుమంబులం
జుట్టిరి కైశికంబుల విశుద్ధమనోహరపుష్పమాలికల్
పట్టిరి పేరఁటాండ్రు ధవళంబులు పాడుచు నుల్లభింపలన్. 76

శా. ఇన్నాళ్ళొప్పిరి యొనర్పఁ గేళివనిలో నిం పొందు సమ్మాధవీ
పున్నాగంబుల పెండ్లి సేయవలెఁ బూఁబోండ్లాం రారె యటం
చు న్నెచ్చెల్ సగ నొండొరుం బిలిచికొంచున్ సత్యభామాదిస
ద్యున్నేత్రీమణు లప్పు డిర్వురకు విందుల్ సేసి రందందులన్. 77
క. అంతర్వాణి పురోహితుఁ, డంత వివాహోచితక్రియాకాండం బా
ద్యంతము గావించుటకై, సంతసమునఁ జేరి యున్న సమయమునందున్. 78
క. సంపంగినూనె యంటెన్, శింపాంగి కిరీటి నొకతె చనుదోయి పిసా
లింపం గిల్లడ కటి నటి, యింపన్ గిటగిటని నొకింత చలింపన్. 79
క. కలశస్తని మణికంకణ, కలశస్తనినాడు మొలయఁగా నొకతె వడిన్
దలఁ బ్రామి పసిఁడికొప్పెర, జలములు చెలు లందియొసఁగ జలకం బార్చెన్. 80

లయవిభాతి. చలువ లోనఁగున్ సగఁ జెలువ చూపు డొక్కరితె
వలఁతితన మొప్ప నొకపొలఁతి తడి యొత్తెన్
పొలఁదిగ జవాది నొకచెలఁది తలఁ బూసె నొక
జలరుహదళాక్షి సిగ కలరుసరి చుట్టెన్
దిలక మిడెరొ న్నిటలఫలకమున నొక్కరితె
తెలి నిలువుటద్ద మొక చెలి నిలిపె మ్రోలన్
గలయ జవరా లొకతె మలయజ మలందె నొక
లలన విసరెన్ సురటి యలసరుస కర్షెన్. 81
తే. ఒరగవేసినసిగ యింత యొఱపుఁ జూచి
బవిరి దిద్దిన చెంపలబాగుఁ జూచి
వడి నొలిపి యున్న మీసము బెడఁగుఁ జూచి
యపుడు తమలో సుభద్ర నెయ్యంపుఁ జెలులు 82
క. వాసవి త్రిదండివేసము, వేసి గదా మేలు సేసె వెస జన్నిదమే
చేసికొనవచ్చు సిసిగ, వేసికొనం గూడ దొంకువేసము లైనన్. 83

క. దండము కాషాయంబును, గుండికయును మాని పెండ్లికొడు కైనాఁ డా
ఖండలుని ముద్దుఁగొడుకు ప్రచండరుచి న్నేఁడు త్రుంచి సన్న్యాసముగా. 84

మ. యతివేషంబున నిన్ని నాళ్ళు మనయుద్యానాంతరక్షోణి ను
న్నతఁ డా యాతఁ డదేటిమాట కనుఁగొమ్మం చెన్నఁడే నీతను
ద్యుతి యీరాజస మీ మొగంబుకళ లీయొయ్యారి మీవీక్షణా
మృతలీలాభినయంబు లీసొగసు లీమీసాలలో నవ్వులున్. 85

క. ఈమహిమ యెందుఁ గలదే, భూమండలిలోన నితఁడె పో చక్కనివాఁ
డో మగువలార మును విన, మా మన్మథు నతనిమేనమామ న్మథునిన్. 86

క. ఈరాజు సేవఁ జేసిన, వారికి గల భాగ్య మాఖ్యవశమో హానర్ఘ్యం
గారునితోఁ గూడం గల, నారీమణిదే సుమీ జనన మూహింపన్. 87

ఆ. మంచిమగఁడు వలయు నంచుఁ గోరుచు నుండు
మంచిమగఁడు గలిగె మఘవసుతుఁడు
మనసుభద్ర సుకృతమహిమ యే మనవచ్చు
మనసు భద్ర మయ్యె మనకు నెల్ల. 88

తే. అతి నుతింప నలంకృతుఁ డగుచు గొంతి, గూర్మికొడు కుండ బంగారుకుండ దైన
కన్యకారత్నమున కాపరికారమున నె, శిరసుమజ్జన మొనరించి చిగురుఁబోండ్లు. 89

ఉ. భామకుఁ గప్పుదేరు తెగబారెఁడునిడ్డపుసోగ వెండ్రుకల్
వేమఱు దువ్వి భారమున వెన్కకు జాఱఁగఁ గొప్పు వెట్టనో
సో మఱి వేయువెట్టినటు లొప్పెన దే మనవచ్చు నాఁ గదా
తామరసాక్షి కెందుఁ దలిదండ్రులు వెట్టినసొమ్ము పెన్నెఱుల్. 90

క. స్వకపోలకల్పితమనోజ్ఞకళాగతి కెట్టు సాను సరి ఛాయాచో
రకరుచిసందర్భం బని, ముకురమున సుకరణి నవ్వుమోము చెలంగన్.

ఉ. అద్దము చూచి చంద్రముఖి యందముగాఁ దిలకంబు కస్తురిన్
దిద్ది యనేకరత్నమయదివ్యవిభూషలు దాల్చి యయ్యెడన్
ముద్దులు గుల్కు కుందనపుముక్కలిసీఁట వసించెఁ దమ్మిపూ
ముద్దియ గద్దియం బొలుచుముద్దియ యొద్దియ యనన్ సుభోన్నతిన్. 92

చ. తనయునిపెండ్లి కేగవలె ధాత్రికి దిక్కులవారి నెల్లఁ గో
డ్కొని చనుదెమ్ము నీ వని కడుం గుతిఁ జేసి సురాధినాథుఁ డ
వ్వనపతి కంపినట్టిశుభవార్తల బంగరుఁగమ్మచుట్ట నా
దినకరమండలం బపరదిగ్గిరికూటముఁ జేరె నయ్యెడన్. 93

క. నందకుమారానుజ యటు, తాఁ దననందనుఁడు గట్టె దైవతపతి తే
జ్యాం దెచ్చెతాళిబొట్టనఁ, జగదురుఁ దరుణులుచిఁ బ్రాగ్గివంగననయ్యెన్. 94

సీ. కులదేవతను దెచ్చి నిలిపిరి మాణిక్య. చకచకల్ గలపెంచవికెదండ
నైరేనిఁ గొని వచ్చి రైదువల్ పాటలు, పాడుచు శుభగ్లి వేడుకలరఁ
బులికడిగినముత్తైముల బాసికంబులు,సరవిఁగట్టిరనేర్పు పేశంభుసతిల్లఁ
దలఁబ్రాలఁ గేర్చి ముక్తామాలల్ నించిరి. పసిఁడిపళ్ళెముల సంభ్రమము మీఱఁ

తే. బణవశంఖఢమామికాపటహకాహ, ళారవంబులు నేఱపిరి బోరు కలఁగ
సకలవినియోగములజనుల్ సకులెగాఁగ,నంతిపురమునసుత్సవంబయ్యెనపుడు. 95

తే. తడవు సేసె ముహూర్తంబు దగ్గఱించె,నేమొకోయన్న రాఁజనియెదురునూడ
దనదుగారాబుఁ బెలియాలిమన నెఱింగి, మాటలోపల వచ్చె సమ్మర్ధపుండు. 96

క ఒక రొకరి నెఱుఁగి కుడుఁగ, నొకరివెనుక నొకరు వచ్చి రొక నెపమున నా
వకదుందుభిసారణసా, త్యాంబుకును బ్రద్యుమ్న సాంబు లకూర్రాకుల్. 97

క. హరి వచ్చునంతలోనా, హరి రూం జనుదెంచెఁ దనయుఁ డాత్మఁ దలంపక
సురలచ్చరలు మహర్షి, శ్వరులు నరుంధతియు గురుఁడు శచియుఁ బ్రాదానుస్. 98

ఉ. చక్రరథింటిరాజు నెకసక్కెము లాడఁగ. నాలు నెక్కుడుం
జక్కఁదనంబు గల్గునెఱసాహసపుంగొమరుండు మిక్కిలిఁ గా
నక్కనఁ జేరి మే నివిరి యాదల మూరొకని చొక్కు చుండె లో
నెక్కొనువేడ్క నిక్కు చెవి నీలనెక్కువజీరుఁ డయ్యెడన్. 99

మ. సుముహూర్తం బిదె తెం డటంచు గురుఁ డన్పంచఁ దెల్ప దేవేంద్రుఁడుం
దమదేశంబున నుండి తెచ్చినసువర్ణశ్యామకోటీరము
ఖ్యమణీభూషలతోడ బాసికము సింగారించి నందారదా
మము కంఠంబునఁ జేర్చి పెండ్లికొడుకుం బ్రాగ్గంతి నెక్కించినన్.

వ అయ్యవసరంబున

సీ. ఉపరిభాగనిరంతరగోన్నమితము లైన, ముత్యాలగొడుగుల వెంత్త మలర
నుభయపార్శ్వముహుర్చ్ముహుశ్చాలితము లైన సింహామరలకలాపుంజ మమరఁ
గళ్యాణవైభవకర్ణజపము లైన, తూర్యనాదములచాతుర్య మొదవఁ
బృథులపరిదక్షిణార్చిరేకోదరము లైన, దివంశిలసమష్టి నివ్వటిల్ల

తే. నపుడు ప్రద్యుమ్నుఁడు జయంతుఁ డనలనివలఁ
బసిఁడిబెత్తంబులను బరాబరులు సేయ

నడచి వచ్చిరి హరిపురందరులు మ్రోల
సంభ్రమంబున మండపాసన్నభూమిఁ గొలుఁక. 102

చ. అనిమిషభావ మీ సమయమందు ఫలించె నటంచుఁ గోరికల్
వెనుకొనఁ బైనపైన పడి వే వటకావడి యూర్వశీవిలా
సిని మొదలైనయచ్చరలు చెంతలఁ జేరి సహస్రదృక్కనూ
గ్ర్యునియెడ లెల్ల గన్నులుగఁ జూచిరి మానసముల్ గరంగఁగన్. 103

ఉ. దేవకియింట నుండి యిటుదీర్ఘత గొండిలికూఁతు రున్నభో
జావనిజానిజానిజగృహాంగణసీమకు నేగి యింతయున్
గీపి ఘటిల్ల సాత్యకి వడిం గయిలా గొసగం గిరీటి స్త్రై
రావతమున్ డిగెన్ ద్విజపురంధ్రులు ముత్తెపుసేస జల్లఁగన్. 104

తే. నరవరోత్తము డటు శుభోత్తరముగాఁగ, గుడెపఁగము మున్నుగా నిడి కడపదాటి
యారతు లొసంగ దీవన లానతిచ్చి, మోదమున నేగె గళ్యాణవేదికడకు 105

శా. శ్రీరంజిల్ల బసిండి పెండ్లిచవికం జేరంగ నవ్వేళఁ గ
న్యారత్నంబును దోడి తెచ్చిరి జనానందంబుగా బాడుచున్
చేరంటాం డ్రిరుమంత్రివర్గపరకనా ప్తిన్ గర్గుడున్ దేవతా
పౌరోహిత్యధురంధరుండు శుభ మొప్పన్ మ్రోల నేతేరఁగన్ 106

క. మెత్తుముగదె మన మెప్పుడు ది, లోత్తమచక్కదన మీతలోదరియెదుటన్
మెత్తబడె దానిచెలు వని, యుత్తటి గుసగుసల బోయి రచ్చర లెల్లన్ 107

తే. వేయుగన్నులు వలయు బో వీరి జూడ, నని కవుల్ దంపతులచెల్వు వినుతి సేయ
గాదు పదివేలకన్నులు గావలె నని, చూచుచుండె సహస్రవిలోచనుండు 108

చ. కలరొకొ యెవ్వరైన నవు గావని యుద్ధము పల్కువారల లీ
యిల మఱి దా నెఱుంగనటు లెంతటిమాయలకాఁడు కన్యకా
తిలకము ధార వోయ వసుదేవుని గట్టుడ సేసి వేయిక
న్నులు గలవేలుపుంబలె గనుంగొను చుండె మురారి చెంగటన్ 109

క. మధురకవేణులు కొందఱు, మధురోష్ఠులు వెలయుఁదెర యమర్చిరి నరగన్
మధుమథనజనకు డంతట, మహాహర్షం బొనరం బృథకుమారాగ్రణికిన్ 110

తే. దేవసకియుఁ బొంగగా వసుదేవు డపుడు, చంద్రకాంతపుగిండి గొజ్జంగ నీట
బసిడిపళ్ళెములో బదాబ్జములు గడిగి, తనదుమేనల్లునకు గన్యధార వోసె 111

ఉ. నూరెల కేరఁ దుష్టమహిపుల్ దగునాఁడు నొవంగి నావలం
గోరిక నిక్కి నిక్కి కనుగొంచు నుపద్యు లెసంగ వాద్యముల్

బోరు కలంగ సంగములు పొంగ వధూవరులం గడానిబం
గారపుమెట్టుఁ బాళ్లపుటికల్ గదియించిరి గొంద ఱైదువల్. 112

క. వడిఁ దెఱవల్ దెర వంచం, బడఁతుక నగుమొగము గానఁబడియెఁ గాంతల్
తడఁబడఁగ శరన్మేఘముఁ, బెడఁబాసి వెలుంగు చంద్రబింబము పోలెన్ 113

క. అమృత మొలుకు నధరంబునఁ, గుముదచకోరముల నేలుకొను శుభదృష్టిన్
గమలముల కళలు గైకొను, రమణీమణిముఖముఁ దెలిచి రా జసు వలయున్ 114

చ. పొలయలు కందు వేఁడుకొను పొందికఁ దెల్పెడు లీల సిగ్గు దొ
ట్రిలిన ముఖాబ్జ మెత్తి మెడక్రిందికి హస్తయుగంబు సాఁచి వే
నలిఁ దమలించి సౌఖ్యకలనస్థితి గట్టిగఁ బట్టి కట్టె న
వ్వాలఁదుక కంఠసీమఁ గురువీరుఁడు మంగళసూత్ర మయ్యెడన్. 115

చ. తమలమవార లొండొరులదండఁ గరంబుల ముత్తియంపుఁబ
ల్పేము లిడి చేయి మీఱఁగవలెం జుమి నీ కని యుచ్చరింపఁగా
సమితము గా సుభద్రపయి నర్జునుఁ డర్జునిపై సుభద్రయుం
దమిఁ దలఁబ్రాలు వోసి తలనవ్వను సిగ్గును గోఁదొలంకఁగన్ 116

తే. అగ్ని సాక్షిగఁ బెండ్లాడినట్టి ప్రియను
ధూర్జటియును దాను బంగారు పీటమీఁద
సుచిరగతి వెలయంగఁ గూర్చుండె పాక
శాసని చెలంగె దీవించి సేస లిడఁగ. 117

తే. మృగమదము చెంత గుంకుమరేఖ వోలె, నీలమణిపొంత నరుణిపాశ్రీకు వోలె
మేఘమునకుఱంగటను దీఁగె మెఱుపువోలె, నర్జునుని చెంగట సుభద్ర యలరె నపుడు

ఉ. కలుగుఁ గలావిశేషము జగంబునఁ బెండ్లియటన్న నట్టివా
రల కటువంటిపట్ట నరపాత్రియము రూప మొయార మాని ప్పే
ర్కొలిగిన రాచకూఁతు రటు రాకొమరుం డటు యేమి చోద్య మా
సాలపుమిటారిసిగ్గరులు చూపరచూడ్కికి విందు సేయుటల్ 119

క. అంతటఁ బాలోమీమఘ, వంతులకుం బెండ్లికొడుకు వందన మిడఁ ద
త్ప్రాంతమునఁ బెండ్లికూఁతురు, గొంతటుతల వంచి మ్రొక్కఁగొంకుచునున్నన్

శా. ఎంచం గాఁ దగు సత్తమామలను దా నిర్వేల్పులుం గా మనః
ప్రాంచద్భక్తిని సాధ్వి యందు రది యీపట్ల న్నిజం బయ్యె నేఁ
డంచుం జీరి శచీపురందరుల కాహ్లాదంబు గాఁ బల్క మ్రొ
క్కించెన్ దేవకి యప్పు డర్థిహిమరుగ్బాలికన్ బాలికన్ 121

మ. పరిణయం బొప్పగ గృష్ణునిం గని సుపర్వస్వామి యాసర్వల
క్షణముల్ గల్గినకన్య మంచివరునిం గాఁ జూచి మీ నేర్పు నై
పుణి మీకే తగు నంచు బల్కి బరమాప్తుల్ మీరు రాఁగా విజృం
భణవృత్తిన్ నెఱవేర్చి పెండ్లి యని యప్పద్మాక్షుఁడుం బల్కఁగన్ 122

సీ. వియ్యంపుమర్యాద వేగుఁజామున లేచి, జాని బువ్వాన భోజనము సేసి
గుమగుమవాసించుకుంకుమకస్తూరి, యమగవల్లభునిహస్తమున కిచ్చి
గంబూర గుల్కు సతాంబూల మింద్రుఁ డం, దుకొనదో సేనానిదోయిట నిడి
పీతాంబరముల గప్పి యనేకములు వజ్రి, చేతిసంజ్ఞ జయంతుచేతి కొసఁగి
తే. కేల నొల్లట్టి కొన్నివాకిండ్లు గడచి, రాఁగ నిచ్చేసి యుండుడు రావల దని
బలిమి బలభేది యెదురుగ నిలిచి మ్రొక్కి, వేడుకమురారి కేలొత్తి డిచ్చి వీడుకొలిపె

క. అంతకు మును పేహరి య, త్యంతకుతూహలముతోడ దగు వేరల న
య్యంతఃపురిభోజనుతా, కాంతను గెలోమి సఖుఁ గట్టడ సేసెన్ 124
తే. రుక్మిణీదేవి తమయత్త మ్రోల కేఁగి, పసిడిగిన్నెయ గస్తూరి యొసఁగ నామె
చే దిగిచి దేవకీదేవి మీఁద జిలికి, వదినెగారని యొకకొంత వావి నెఱపె 125
ఉ. నీయవురాల వైతి గదవే యిపు డత్తవు తొంటివానినో
తోయజనేత్రు గాంచినవధూమణి నీసుత పెండ్లి యాడగా
నా యము నా కుమారునకు నర్మిలి పాత్రగ నత్త వాఁ చే
నాయువు గల్గువాఁ డవు నటంద్రదు శుభంబగు దీనెంతయున్ 126
తే. అని సరసలీల నుడుగర లందె యపుడు, పారిజాతంబు కతన ముక్క బరిచయంబు
చాల గల్గుట ప్రియముతో సత్యభామ, తనకు మ్రొక్కిన నింద్రాణి నెనరుతోడ
ఉ. చెల్లెల నెన్నరా పెరటిచెట్టుగ నాటినపారిజాతము
త్ఫుల్లనవీనసూనములతో నలసిల్లుచు నున్నదా సదా
యుల్లము దానిమీఁదనె యుండును నా కది ప్రాపు ప్రోవు బు
ట్టిల్లును జొచ్చి నిల్లునయి వృద్ధి నొసంగెడు నీకు నెంతయున్ 128
క. అని యుచితోక్తుల వారల, మనములు రంజిల్ల జేసి మన్ననతోన
య్యనిమిషలోకాధీశ్వరు, ననుగుంబట్టంపుదేవి యరిగిన యంతన్ 129
తే. ఏల యాలస్య మిక నింక ప్రోలు సొచ్చి, నాగవలి సేయుదురుగాక నేగకదలి
పొండు దంపతు లని ధనుష్కాండధవా, యంబుల నొసంగి నరుబయనంబు సేసి
ఉ. చంద్రికి పింఛలాంఛనుడు చంద్రిక లీనెడు నవ్వుమోముతో
నింద్రజు రాక ధర్మజున కేర్పడ గా శుభలేఖ వ్రాసి పే

చెంద్రిక 'పెట్టి యందుపయిఁ జెంద్రికవన్నియసాలు నుట్టి ని
స్తంద్రతఁ దాని మద్రియిడి చారులచేఁ బనిచెన్ నియంబునన్. 131

క. ఈరీతి నన్ని యమరిచి, యారాతిరె యేఁగి శౌరి యడఁకువ నుండెన్
నీరికడ దేవకియుఁ దన, గారాబుఁగుమారి నంపఁగా గమ్మనుడున్. 132

తే. అత్తవారింట సకలభాగ్యంబు లున్న, మగనిమీఁదఁటఁ దన కెంత మక్కువున్న
నాఁడుఁ బుట్టువు పుట్టింటి కాసపడును, గాన్ననుభద్రయొకతీరుగాఁగనుండె.

తే. తల్లిదండ్రులు గారానఁ దన్నుఁ బెనుప, నదినె లన్నలుఁగడుగారవంబు నెఱప
నల్లయూరంత బలగంబునందు నుండి, యొకతెనెడబాసి పోవ నెట్లోర్చుమనను.

క. అట్టులఁ దొంగలిరెప్పలఁ, దొరెఁగాఁగావ్పములతోడఁ దొట్రిలుముద్దుం
బట్టిఁగని కడుపు చుమ్మలు, చుట్టఁగ నది మట్టుపఱచి శుభ మొనరంగన్. 135

తే. వింతఁజే యేమి మేనత్త గొంతిదేని, కోరి నేఁడియుఁ బెండ్లాడినాయ మీర
లొండొరులు నీపిభుండులోకోత్తరుండు, దొరకెనానుభద్రిమంచికాఁపురమునీకు

క. ఈలోనఁ జూడవచ్చెన, మేలే చింతిల్లె దనుచు నెంతయుఁ బ్రేమన్
గేలం గొమ్మడి దువ్వుచు, బాలన్ దీవించి తల్లి పనుపన్ వేడ్కన్. 137

మ. సకియల్ కొందఱు వెంట వచ్చి మణిభూషల్ చక్కఁగాఁ దీర్చి చెం
ద్రికపూవన్నియజిల్గుఁజేల కటి నెంతే గట్టిగాఁ జుట్టి పెం
డ్లికుమారుండు కరాగ్రమూఁత యొసఁగన్ బ్రీడావతిం దేరి మీఁ
దికి నెక్కించిరి మందహాసకలనాదేదీప్యమానాస్యకై. 138

తే. అటులఁ దేరెక్కు దంపతు లరుగఁ జూచి, జను లురగతిమన్మథులు వీరలనితలఁచిరి
హరితురంగము లించువిల్లలరుదూపు, లంద యూండంగ సందియ మంద నేల. 139

ఉ. పచ్చనిపచ్చడంబుదొర పంపిన తోవనె బోవునంతలో
నచ్చటఁ జెల్లవాఱ నితఁ డర్జునుఁ డీమె సుభద్ర పేరిఁ బో
నిచ్చినమాట వచ్చు బలకృష్ణులచేత నటంచుఁ దామ తా
రెచ్చరికై పృథుశ్రవనుఁ డేలికగాఁ గలపౌరికావరుల్. 140

క. అలబలము లసంఖ్యములై, అలబలములు నేయుచుండ నప్పుడు గలఁకం
గలకంఠీమణి రిపుమద, కలకంఠీరవుని ధవునిఁ గని ఐకనిలైయై. 141

పంచచామరము. హుటాహుటిన్ హలాయుధుం డహో మహోగ్రుఁడై తనం
తటం దటాన నిప్పు జీమిధం బెటుంగి వచ్చెనో
ఘటాఘటీల నెల్లఁ దోలిఁ గట్టి పట్టఁ బంచెనో
యటో యిటో యిటో భటోత్కటాక్షులన్ ఘటిల్లెడున్. 14

తే. తెరుఁగడపఁగ మాయన్న దిద్దె నన్ను, నేయ నేరిపె నింటఁ జొక్కింత నాకు
నాఁడదె నే సత్యభామ మున్నరకటైన, నిలిచియున్నరకానురాగిలిచెఁగాదె. 143

కం. అని రాజకన్య గావున, మనమునఁ గలధీరతయును మమతయుఁ దెలుపన్
విని యట దరహాసంబున, ననుఁ జెక్కిలి చికిలిగోట నొక్కుచు వేడ్కన్ 144

కం. నన్నెవ్వనిఁగాఁ జూచితి, కన్నియ నీచేయునంత కార్యం బిట నే
మున్నది చూడుము చెండెద, భిన్నాభిన్నములు గాఁగ సేనల నెల్లన్. 145

కం. నీ వేడు కేలగాదనఁ, గావలె నటువలెనె తేరు గడపు మటంచున్
నేవిలునమ్ములు, గైకొనె, నావిజయుఁడు సమరసన్నహనదోహలుఁడై. 146

ఉ. అంతటిలోఁ బృథుశ్రీవనుఁ డాదిగఁ గల్గినవీరయోధు ల
త్యంతకఠోరతోమరశరాసనబాణకృపాణపాణులై
పంతము లాడుచుం బదరి పైఁబడఁ జూచు బలంబు లెల్లఁ దా
మంతట నంతట న్నిలిపి యుద్ధముగం జని యాధనంజయున్. 147

ఉ. స్యందనమున్ దురంగములు సారథి పోఁ బలరాముచెల్లెలి
యిందునిభాస్య యాపె నెట కెత్తుక పోయెదు రాకుమార యే
మందురు యాదవుల్ వినిన మీ యిటువంటివి రాచవారికిన్
బొందులు గానకుండఁ గొనిపోఁ దగవా మిమువంటివారికిన్. 148

కం. అనుటయు నే మీకనినం, గనకుండిన నానఁ బూనఁగలరా మీరల్
మనవలసిన నీమాటలఁ, బనిలేదు చనుం డటంచుఁ బైఁ బడి రాఁగన్. 149

ఆ. రాకురాకు మనెడి రాగటసేనలు, పోకుపోకు మనెడి పొగరువగలు
పొడువుపొడువు మనెడి బెడిదంపుగేకల్, విడువువిడువు మనెడి పేఁకలెసఁగ.

ఉ. ముందరవచ్చు నీకగణి ముంచుకొనం జలియింప కిం పొన
ర్పం దరళాక్షి తేరుగడపన్ గడకంటనె పాఱఁ జూచి విం
టం గొడి యేయుటల్ బయలొనర్పక యొంతటి నేయు పోర పా
రంపరి యుందతీన్ సరభరింపరి చెంపగలాడె సయ్యెడన్. 151

సీ. కొండలవలెనున్న కొమ్ముఁగత్తులభద్ర, దంతావళముల మొత్తములు బలసి
యంబుధి తెరలచందంబున దుటుముళ్లై, ఘాసిల్లు కంఖాణబలము లొదవి
విరివిరియు మేఘముల్ సరిగి వచ్చిన రీతి, ఘనపతాకల శతాంగములు పాత్తి
పెరుగుపాదల్ పేర్చు పదముగాఁ గనిపించు, గడిలపాఁజులు సమగ్రముగఁ గూడి
తే. యుక్కుపొడిరాల రోఁ పంబుపిక్కటిల్ల, నొకరొకరి కేవడట్టు నత్యుగ్రసింహ
రవములు సెలంగ సైనికప్రభులు దారఁ, నిలిరుదాగ్రశిలీముఖావ్ళులు నటింప. 152

ఉ. ఎత్తినయాయుధంబు లవి యెన్నియొ యన్నిటి నన్నితూపులన్
ద్రుత్తునియల్గఁ జేసి మఱి తోడనె పూనఁగఁ జేతులాడ నీఁ
డత్తరుణీరథాశ్వములయందును రాపడఁ డంచు తున్కయే
నత్తరి నాతఁ డే మనఁగ నాశుగలాఘవసావధానతన్. 153

మ. రథపుంజెయ్యలఁ దా వినోదముగ సారథ్యంబు గావించుక
న్యకపైఁ బెట్టినచూపె కాని యిటు నేనన్ జూచుఁగా! లేదు సా
నయకపంక్తుల్ నడుచున్ సహస్రములు గా నయ్యారె విన్వచ్చు చే
తికిఁ గన్నుల్ గల వంచు నెంచి రపు డెంతే వీరయోధాగ్రణుల్. 154

ఉ. శూరకులంబు సర్వ మొకచో కయి వచ్చి రొదిర్చెనేని నే
నీరమణీశిరోమణి గ్రహింపక పో నని గట్టిగా నహం
కారము మీఱఁ గంకణము గట్టుక యుండెడు నిప్డు దర్పునం
డౌర రణంబు పెండ్లికొడు కంచు నుతించిరి వీరపుంగవుల్. 155

ఉ. అమ్మెయి నాజివారణఘటావళిఁ గప్పినతూపు లేమనన్
దమ్ములుగాఁ దటాకములనిండుసరమ్ములఁ బుప్పవాటులం
గ్రమ్ముశిలీముఖంబుల ధగద్ధగితోన్నతసౌధగోపురా
గ్రమ్ములయందు వాలెడుఖగమ్ముల నెన్నిన నెన్న శక్యమే.

క. అలుఁగులపోకడలును నై, యలయికలును మీఁదుమిక్కి లైకడు లోనై
జలములు దమతమబావో, బలములు నటఁ బనికి రాక భయవిహ్వలులై. 156

ఆ. ఒక్క మొగముగాఁగ నురికిరి సైనికుల్, దిక్కు మొగముగాఁగఁ జిక్కుభటులు
ద్రొక్కి కీటియలు దటుక్కునఁ బడవైచి, యక్కిరీటి యెదుట నాఁగఁగలరె. 157

వ. ఇత్తెఱంగున జయాంగనాసంగమంబునం బొసంగియుఁ జొక్కు చెమర్పక యక్కురు
వీరుండు సారథ్యనిపుణత్వంబునకు మెచ్చి యిచ్చిగురుఁబోఁడినవారితప్రీతాతి
శయంబునం గౌఁగిలించి యొక్కించుక లేక మోవని నాయురఃస్థలంబున నీకుచ
కుంకుమరేఖ లంటించి మీవారికి నూడు దీర్చితి వని నవ్వుచు, నవ్వలం గొంత
ద వ్వరుగుచున్న ప్రచ్ఛన్నవేషంబునఁ దనరాకకెదురుచూచుచున్న విశారదప్రము
ఖాప్తపరివారంబుల గారవించి మురారిప్రేరితదాశార్హనివేదితాగ్హమార్గంబున మహా
రణ్యంబులును గిరివరేణ్యంబులును నదీనదంబులును జనపదంబులుం గడచి స్వదే
శంబు గాంచి యుల్లాసంబున నందందఁ బరిభ్రమించుచుఁ జనం జనఁ బౌరులవలనం
దెలసి యగ్రజానుశాసనంబున నానాసేనాసమన్వితులై మాద్రీసుతు లెదుర్కొని
యుపాయనానతులు సమర్పింపను పగూహనబహూకృతులొనర్చి దశదిశాదుస్సహ

నిస్సాణప్రముఖనిస్వనంబులు బోరుకలంగ నలంకృతనిస్తులస్తంబేరమారూఢుం డై గగనోల్లేఖిగోపురాధ్వజోల్లోచ ప్రాంచత్సంచయప్రచయప్రచలత్పతాకాచిత్రచ్ఛవివ్యాప్తహేమచ్ఛవిఫలకస్ఫటికచ్ఛవిరాజద్రంభాస్తంభసంజృంభితప్రతిమందిరంబును, విలోకితబిబ్బోకవతీవ్యాకోచలోచనప్రాచుర్యభ్రాజమాన తనూనపోత్సవ దిదృక్షుగృహీతానేకగ్రహసహస్రాంబకసంబిభ్రత్సహస్రాక్షనికరంబును,నీరాజనలాజాక్షతకుసుమకిసలయవ్యాకీర్ణకలశగ్రహాయాతమహీలేఖమహిళాభూయిష్ఠద్రాఘిష్ఠవేదికాంతరంబునగునింద్రప్రస్థపురంబును, సకలజనరంజనకుశలవిశాలకటాక్షకృపారసావేశంబునఁబ్రవేశించిమున్ను సుభద్రముహూర్తంబునసుభద్రాభద్రభద్రేయానం జతుగంతయానంబున శుద్ధాంతంబున కనిపిధౌమ్యాదులకభివందనంబు గావించియాశీర్వాదంబులుగైకొనినిజాగమనసంతోషరసోన్మేషభూషితసుప్రసన్నాననబిసప్రసూనుండును, రత్నసింహాసనాసీనుండునగుధర్మసూనునకుసాష్టాంగం బెరఁగి, భీమసేనునకు నమస్కరించియంతఃపురికేంజనికుంతీదేవికివందనం బాచరించి ద్రుపదనందన నుపచరించి యిష్టాలాపంబుల సుఖం బుండె. 158

చ. అంతట ద్వారకాపురమునందు సభాపరిపాలుఁ డర్జునో
దంతము యాదవుల్ దెలియనట్లు హజారమునందు భేరి య
త్యంతరుషాకషాయితహృదంతరుఁడై చఱపించె మించె ది
గ్దంతిఘటాశ్రవఃపుటభిదాచణభీషణభూరిభాంకృతుల్. 159

క. ఆనాదము విని హలి మొద, లైనయదూద్వహులు పురికి నరుదెంచి సభా
సీనులయి నరునికపటపు, ధానము మఱి మఱియు నడిగి తప్తాశయులై. 160

తే. యతి ననుచు వేషభావల నటమటించి, పొంచి తఱి వేచి కన్నియఁగొంచునరిగె
దొరకుసన్న్యాసమనుమాటతిరము గాఁగ నర్జునుండద్దిరా యెంతదుర్జనుండు. 161

మ. ఏతన్మాత్రమె కార్యభార మని పైయెత్తెన్న కే సేఁడు ని
ర్భీతిన్ బాలికఁ గొంచుఁ బోవ నుచితంబే కండగర్వంబె ను
ర్వీతుల్ యాదవవీరసింహములతో నే నా బలారా బలా
రాతిప్రోద్భవుఁ డెంత సేసె నిది తీరా వీరరాట్పుత్రికిన్. 162

ఉ. వంచన సేసి యిట్లు చెలువం గొనిపోవఁ బ్రలంబవైరి సై
రించునె దుర్మదాధిపవరేణ్యులభూములు దున్ని ధూళి గా
వించఁడె పిండిపిండిగఁ బ్రవీరవరోధికిరీటరత్నము
ల్దంచఁడె ఘోరసీరముసలంబుల వ్యర్థములే ధరించుటల్. 163

క. అని కాళిందీభేదనుఁ, డనువాక్య మొకింత విన్నయంతనె మేఘ
ధ్వనిఁ గరలెడుమదకేసరు, లన యోధాగ్రేసరులు మహామత్సరులై. 164

ఉ. యాదవవార్ధి వల్లీగిరియన్ నుతియాఁగెడుపాటిఁ గ్రుఁడి
చెమ్మదిని నెవ్వఁ డిందులకు మీరలు గావలె నేమి చాలమే
పోదుమె కట్టి తెత్తుమె బుభుప్రభునందనుఁ డెంత వానితం
డేగ్రి దురమం దరిర్చినను లేకు మడంతుము మాటలేటికిన్. 165

తే. అని యుదగ్రహాలగ్రహవ్యగ్రుఁ డైన
యన్నమాటలు సభవార లన్నమాట
లేమి చెఃగామియౌను దాల్మి యోమి భక్త
జనకుశలకామి యలయదుస్వామి కనిరె. 166

క. యదురాజకులశిరోమణి, యదురా మీకొకరుఁ డుచిత మెఱిఁగియుఁబరు లెం
చ దురాప కోప మానుట, చదురా తెగరానిచోట నైరణ తగదే 167

క. ద్రోణాచార్యులశిష్యుఁడు, బాణాసననిపుణుఁ డరినృపాలకమకుటీ
శాణాగ్రతేజతోగ్రకృ, పాణాంచద్భుజుఁ డతండు ప్రభుమాత్రుండే. 168

ఉ. అప్పుగమర్దనుం డయిన నాతని సద్గము దాఁకి నిల్వఁగా
నోపఁడు మత్స్యయంత్రము మహోద్ధతి నేసి స్వయంవరంబునన్
ద్రోపదిఁ గైకొనం జెనకురాజకుమారులపాలెటుంగమే
మాఁపులు మాఁ డగుట్ రిపుచమూఁపులఁ గన్నపుడే కిరీటికిన్. 169

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నామదిఁ దోఁచె నప్పుడే
బాలిక సేవ సేయఁ బనుపన్ వలదంటిని గాక దానికే
మీలువు కల్గు మేనమఱఁ దింతయె యాతఁడు నైనదైన నే
లోలత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కఁగన్. 170

ఉ. క్రీడిసమాను లెంచఁ గలరే యిల యోధులలోనఁ బూలఁ బో
నాడఁడు వైరినైన కడనాడఁడు నెయ్యము కోపగించియుం
జూడఁ గలట్టివాఁడు సరసుండు సుభద్రకు హర్షవార్ధిలో
నాడఁగ నంతకంటె నను వైనవరుం డిఁక నెవ్వఁ డవ్వలన్. 171

ఉ. నమ్మినవారు పాండునృపనందను లందఱిలోనఁ బెద్దగా
మిమ్మ గణించు ధర్మజుఁడు మీ రటకున్ విజయంబు సేయ నే
గమ్మదు లేఁగు డించి కడుఁ గన్నులఁ గప్పుకొనుం బదుం డనం
దమ్ముని మాట యన్న జవదాఁటనివాఁ డన సంభ్రమంబుగన్. 172

మ. గజకుంభాగ్రశతాంగపత్తిజలవర్గంబుల్ సమగ్రంబులై
ధ్వజియుంచుం బితృపుత్త్రపౌత్త్ర సుహృదాప్తశ్రేణిఁ గూడంగ శ్రియా
మహుఁడుం దాను సమస్తవస్తుధనసందోహంబుతో వచ్చె స
ర్వజనానందకరంబు గాఁగ నటు లింద్రప్రస్థముం జేరఁగాన్. 173

ఉ. అంతకు మున్నె కృష్ణుఁడు హలాయుధుఁ దోడ్కొని వచ్చి యున్నవా
ర్తాంత మెఱింగి సీరిమోదమున్ నగరిం గయిసేయఁ బంచి య
త్యంతవినీతి ధర్మజుఁడు తమ్ములుఁ దానెదు రేఁగి రేవతీ
కాంతునకుం బ్రణామములు గాన్కలు సేసి యథాక్రమంబునన్. 174

మ. చెలువం దెచ్చుమ నుండి యానుస నునాసీరాత్మజుం డమ్మహా
బలముం జేరఁగఁ బోరు మేగురు దురాపక్రోధముం బాసి పో
వలదం చాఁగిటఁ జేర్చె శంభుజభుజాహంకారరేఖానిర
ర్గళమార్గప్రబలంబు బహుబహాంకారంబు గాఁ బల్కుచున్. 175

ఉ. బావయటంచు వాని నసుపన్ భయభక్తుల మ్రొక్కవచ్చు న
ద్దేవకిపట్టి ధర్మజుఁ దలిత్వరితమ్ముగఁ గ్రుచ్చి యెత్తి త
ద్భావ మెదం గుదుర్పడఁగఁ దాల్చినభంగిఁ గవుంగిలించి మా
కీవ గదయ్య సర్వశుభసంతతు లిచ్చెలు నంచు నెంచుచున్. 176

తే. కడలఁ బలరామకృష్ణులు నడుమఁ దాను, భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున నువ్విలుంగు, లోకకంటకుసంగ వచ్చెను వోలికపుడు.

ఉ. అంతిపురంబులో నరిగి యన్నకు వందన మాచరించు నా
కుంతికి మ్రొక్కి భక్తిఁ దమకుం బ్రణమిల్లిన ద్రౌపదీసతిన్
స్వాంతము రంజిలం బలికి శ్యామహారిం పరిధాను లొప్పి రం
తంతకు నిష్టబాంధవసమాగమసౌఖ్యమునం జెలంగుచున్ 178

క. దొర వెట్టిన హాయి వెట్టెనో, యరు దావహ విడుదు లున్నహావణికలులుపా
పరిభవము నింద్రభోగమె, దొరికెను దమకనని వారుతుది రేకొకరున్ 179

క. వీయముగారికి నిట్లు ప, వీయముగా నుండి వచ్చి పెపులక్రమముల్
దీయముదం బొనరించి కడుం, దీయము కనిపింపఁ గాయుధిష్ఠిరుఁ డనియెన్ 180

క. చనువున బలిమిం గన్నియఁ, గొని వచ్చి వివాహ మాటకు స్వతంత్రులెఁ, గా
నొనరించినార మము ని, ట్లనుకూలతఁ గల్పు బంధు లవనిం గలరే 181

తే. ఆదినారాయణుం డీవు రామసురారం, యునగకులభూష యుండ వీ వరసిచూడ
నిట్టిమీబాంధవము గల్గ నెట్టితపము, సేసినారొ మెుకో మేము సీరపాణి 182

చ. అని ప్రియభాషణంబుల మనోజ్ఞము రంజిల జేయ సంభ్రమం
బున హరి సర్వసన్నహనముం దగ నిల్పెదు రేఁగి పెండ్లికే
సినదొర యెందులే దనఁగఁ జెల్లెలి ముద్దుమఱందిఁ గోరికల్
పెనఁగొనఁ బెండ్లికూఁతుఁగనుఁ బెండ్లికుమారుఁగ జేసి వేడుకన్. 183

సీ. సకలవాద్యములు బోరు కలంగ నెడ ఁ బాక, నలుగులు నులుపాలు నడుచుచుండ
నిఖిలబాంధవరాజనికరంబు మేలైన, యుడుగరల్ గొని వచ్చి పొడ గనంగ
నాశ్రితవిద్వత్కవిశ్రేణులు యశేష్టి, సంభావనలఁ జాల సంభ్రమింప
విందులఁ గర్పూరవీటికాంబరవసం, తముల నెల్లజనంబు తనివి నొందఁ

తే. బ్రియముపినయంబు దాల్మియోపిక యొఁగల్గి, యచ్యుతాగ్రజభీమసేనాగ్రజన్ము
లెంతటిమహాత్ములని జగం బెంచఁ జేసి, రుచితగతి నొప్పవైవాహికోత్సవంబు. 184

ఉ. అంతట నైదునాళ్ళను మహామహిమం దగి దంపతుల్ గృహా
భ్యంతరదేవతార్చనతు నై తన కర్మిలి మ్రొక్కి రుక్మిణీ
కాంతుఁడు వల్కె లేసగవు గ్రమ్మఁగ మీ రిఁక నెల్లకాలముల్
మింతురుగాక శోభనము మీఁద నె శోభనమై ముదంబునన్. 185

క. అని దీవించిన లోలో, నె ముసిముసినవ్వు లొలయ నమ్రానను లై
తనరిరి వా రామాటకు, పునరభివాదనము సేయుచు సొల్పు జనింపన్. 186

చ. తొలఁకెడు ప్రేమ బంధుగులతో మణిపాత్రికలందు నప్పుడు
జ్వలదమృతాన్నముల్ కొలముసామికి నప్పన గాఁగఁ బిండువ
న్నెలబయలన్ భుజించి నెఱి సగన్ సగపాలు గొంచు రా
గులికిన కమ్మపిండె మొక కోమలి యీగొని డిచేసుకన్. 187

ఉ. చందురుతాలి బాగడపుజంటబవంతి ఏడంపయంకము
పుందగులూని పార్శ్వమున గొల్లగుపల్లగ కెంపుటంచు మట్టం
కుం దలిగుండుకంబముల క్రొంజిగిబోదెల పందంగించి పై
పందుల బంచవర్ణమణిజాలకముల్ రహిఁ జూప సొంపలన్. 188

ఉ. బంగరుమేలికంబముల బాటలువాటపుమధ్యరంగముల్
జెంగట జీవరత్నముల చెక్కడపుంబని మించు సెజ్జయి
ల్లుం గల వజ్రపుం బలుక లోప హసంగిన నొప్పు చప్పర
మ్ముం గలభావచిత్రనవమోహనకేళిగృహాంతరంబునన్. 189

చ. కెలకుల వజ్రముల్ నడుమ గెంపులు మూలల ముత్తెముల్ పగ
స్థలముల, బచ్చలుం దసరి జాతి దగం బని హర్మ్యసందముల్

వెలయఁగ దేరి చూడ గడు వింతయు గోటికి గోటి యైనను
న్వెలువ యొనర్పరానియొకనిద్దపుమంచముపై వసింపగన్ 190

ఉ. గోవజవాదికస్తురియు కుంకుమ గంధము పైడిగిన్నెలన్
దావి గుబుల్కొనం గెలకు దార్చిరి పంజరకీరశారికల్
దేవ పరాకు సామి యని తెల్పగ రత్నపుగీలుబొమ్మలే
కావలె గొంద ఱందు నుడిగంపుటొయారపుముద్దుజవ్వనుల్. 191

క. అంచెలిఁ గొందలిరుంబోం, డ్లందలికందళితశుకముఖాలాపరసం
బంచలిమంగలిమంబులు, నందళిబొందళ్ళి తెరలు నవలం గలవే. 192

ఉ. చక్కదనంబు లెల్ల నొక చక్కినె దొంతరగాగ నిల్పినో
యొక్కడ జూడ జూక్కి కది యే పిడిపట్టగు జూడ జూడగా
మిక్కిలి వింతరైయి మెఱయు మెచ్చులకు న్నెలవీ దొకింత యు
మ్మక్క నుతింపగా దరమె యీ వడకింటివిలాససంపదల్. 193

తే. ఉండె నరపతి యందు మే నుబ్బుచుండ,నఖిలసామ్రాజ్యమేలినయంతవేడ్క
రమ్య మగునిల్లు మేలైనరాజముఖియు, గల్గె నట యంతకన్న భాగ్యంబుకలదె

క. అంతట ప్రౌఢసఖీతతి, కాంతామణి గాంతుకడకు గదియించుట కై
వింతగ మోమున జెలునగ, సంత గనంబడగ ముదితహృదయాంబుజ లై. 195

సీ. జడకుచ్చు గైసేయుమడువు చేడియ కురుల్, వేనలి వట్టిన వీడకుండ
జేర్చుక్క సతి యింద తీర్చుము తిలకంబు,కస్తూరిచెమటచే గరగకుండ
గొనుజంటఁబైక గుంకుమగంద మలదుమో, చెలి యెంత యొరసినఁజిటులకుండ
మొలనూలిదిగొ బోటిచలువ పొందుగగట్టు,సయ్యాటలని నీవి సడలకుండ.

తే. తరుణికిఁ బయిచ్చుదగ మెచ్చు తప్ప దనుచు,నేరుపరులైనవారిగా మేలుపలుక
గాంతనవసంగమార్హశృంగారవిభవ, లీల నలరించిరి రాజవరాలి నపుడు. 196

క. తడ వేటికి లేజవ్వని, విడె మీవలె బతికి మంచివేళ నుమీ యి
ప్పుడు రాకన్నియ వల్లభు, కడ బెనగుదు గాక పెనగ గా నిట దగునే 197

సీ. ప్రియముతో రమ్మని పిలిచిన జేర బో, యెదవు గా కూరకుండెదవు సుమ్మ
చెంత గూర్చుండగ జేజూచి గూరుచుం, డెదవు గా కూరకుండెదవు సుమ్మ
పిడెము చేతి కొసంగ వినయంబుతోడ నం, దెదవు గా కూరకుండెదవు సుమ్మ
మధురోక్తి విన గోరి మాటాడ మాఱువ, ల్కెదవు గా కూరకుండెదవు సుమ్మ

తే. కాకవిభుండైన గొంత సిగ్గరితనంబు,గడలుకొనియున్న గ్రిక్కున గడకు రాక
చక్కగ నొకింతసేపటు సమ్ముఖమున, నిలువుమీ రత్నపాంచాలిచెలువమీతి.

క. అనవలసి యుంటి మింతే, నినుఁ జూచిన నిందిరాతనయునికి నిఁద్రరతనూ
జానిఁ జూచిన నీకును మఱి, మన సూరక యున్నె పూర్ణిమాచంద్రముఖీ. 199

సీ. చిలుక నీచేఁగాక చెలిచేత నుండదే, నిమిరి యప్పుడె మాట నేర్పవలెనె
రొదుటఁ గాసెన వేయు కిడినారు కమ్మని, వీణ యిప్పుడె మేళవింపవలెనె
పటముగానుకఁ దెచ్చిపట్టిన నిప్పుడే చిత్తర్వునకు హార్వు చెప్పవలెనె
మంచిమాటలు దోఁచెనంచును బలకరో, నిప్పుడె కవిత వ్రాయింపవలెనె

తే. గంట నెప్పి సవారిఁ ద్రోఁగంట గనెదు, లెండుపోదమటన్న నటుండు మనెదు
వడిగ రావమ్మ కంచియె పడుకటిల్లు, కన్నియలఁగంటిమిటు లెందుఁగానమమ్మ.

ఉ. ఎక్కడ నైన వేడుక మెయిన్ శుభవేళలఁ బాను పెక్కఁగో
నొక్కనుమంత సిగ్గు వడుచుండెడు రేజవరాండ్రు లేరొ యో
యక్క యిదేమి యింత గలదా మఱి రే పిటు వంటివారె పో
దక్కఁ బెనంగువారలు సదా మగనిం బిగికౌఁగిలింతలన్. 201

క. ఏకతమునఁ జెప్పెదుమో, కాకందఱు వినెడునట్లు గాఁ జెప్పెదుమో
మా కొక్కటి దోఁచినయది, నీ కెక్కడఁ గోప మగునొ నీరేజముఖీ. 202

ఉ. కేవలభక్తితో నచటఁ గేలివనంబున నీవు సారెకు
న్సేవ లొనర్చుచోఁ గలుగునే కత యేకత నిందు వచ్చెగోఁ
ద్రోవల నిల్తు రేకత వధూవరు లిద్దఱు నొక్కటైనచో
నేవగఁ బాఱునో మనను లెవ్వరెఱుంగుదు రమ్మ జవ్వనీ. 203

ఉ. వేగిరకాఁడు మన్మథుఁడు వెన్కను ముందును జూడఁ డంతకున్
వేగిరకాఁడు నీవిభుఁడు వీరిఁగటాక్షములందఱయేలఁ జా
ల్వేగిరకత్తె వీ వుచితలీలఁ దలంతువొ వేళ యెంతువో
యీగరువంపుసిగ్గు లవు డెక్కడనుండు సరోజలోచనా. 204

ఉ. కన్నులఁ జేసి చూచినమొగ మ్మిటు దిప్పినఁ జే విదిర్చి నం
గన్నబొమల్ ముడించినను గాదన మందుల కేమి యున్న మీ
రున్న తెఱంగు నంగకము లున్న తెఱంగుఁ దలంచి చూచినం
గన్నియ మాకు నమ్మికలు గావు సుమీ పదిలక్షలేనియూఁకా. 205

తే. అయెఁ గాకుండె మంచిదే యందు కేమి, కొంతసేపిటు నవ్వితి మింతె కుము
చాలు నీకైన జాగేల సరసములనె, పొద్దు పోయెడుఁ బదవమ్మ ముద్దుగుమ్మ.

చ. అని కయిదండ యొక్క మృదుపల్లవపాణి యొసంగ నొక్క మో
హనవమార్తికోపమనఖాంకుర పావట చక్కనువ్వ శో

భవశకునమ్ము లొక్క కలభాషిణి ముందరఁ జెల్వ మందగా
మని యనుచెల్ల నప్పు డనుమిక్కిలిగాఁ దనయందు నిల్పఁగన్. 207

ఉ. తాలిమిఁ గుందఁగఁ గ్రొక్కి మదిఁ దత్తరమున్ దమియున్ భయంబు హే
రాళము గాఁగ నైనఁ జెమట గ్రమ్మఁగఁ గొంకుచు మెల్ల మెల్ల నే
బాలిక యేఁగుదెంచె విభుపాలికిఁ బ్రాణసఖుల్ ద్రిమల్పఁగా
యేలిక మ్రోలకున్ మనవి సేఁగెదునయ్యభిమానిపోలికన్. 208

ఉ. చంచలనేత్రి రాఁ గలఁగుసంభ్రమ మే మనవచ్చు వాసనల్
ముంచుకొనెన్ సమస్తగృహముల్ మిఱుమిట్లుగ గొంచు నల్గడల్
ముంచుకొనెం దనూరుచులు ముంగిటి కించుక రాక తొల్తనే
ముంచుకొనెన్ నృపాలునకు మోహముఁ గోర్కులు నెమ్మనంబునన్. 209

తే. మఱుఁగఁ గోరెడుకన్నియ తెఱఁగుఁ జూచి
చూడఁ గోరెడియావరాంగుజాడఁ జూచి
వలఁతు లయినట్టియాకూర్మి పొలఁతు లపుడు
కూర్చి సమకూర్చి యిరువురఁ గూర్చి యనిరి. 210

తే. తెర దానెట్లు గడపెనో తెలియరాదు, తేరు గదలించునట్లు దోతేరవలసెఁ
గన్నె యిందాఁక నేమెఱుంగదు సుమయ్య, తేరుగడకాఁగ మెల్లనె దిద్దుకొనుము.

క. పాటలబింబాధర కని, గాటుల కోప దని వలువగలు తెలుపంగా
నేటికి నెఱింగి నడుపుము, మీటిన విచ్చుచనుదోయి మీచేతి దిఁకన్ 212

తే మీగ లెఱుఁగంగ వలయు శృంగారమెల్ల
యువతితిలకంబుకంటె నోనవమనోజ
విభుఁడు మది మెచ్చి కర్పూరవీటి యొసఁగ
ముద్దుమోగ మెత్తరాద యోమోహనాంగి. 213

క. వలరాజు కొల్చునంతటి, చెలువుఁడు నినుఁ గూడఁ గలిగెఁ జెప్పెడిదేమి
కలఁ డిఁక నీపాలింటన్, జెలియా యలచఁదమామకేజేయెపుడున్. 214

క. రావక్క వక్కలాకులు, గోవక్క శుభోత్తరముగఁ బాగ్బన విభుచే
నీవక్క సేవ సేయుము, నీ వక్కఱ కలిగి రమణునికిఁ జిత్తము రాఁగన్ 215

తే అనుచుఁ గప్పురబాగాలు నాకుమడుపు
లచ్చకోరాక్షి చేతి కందిచ్చి మిగుల
నంతికము సేర్చి చేపట్టు మయ్య కోర్కె
లొదవఁ గాఁ జేయు నాసామి యువతిశయము 216

క. అని కన్నియ హస్తాబ్జముఁ, దనశ్రీహస్తమున జేర్పఁ దాత్పర్యమునన్
గొని యామాటల చతురత, మనమున మెచ్చుకొనురసికమణి వేమాఱున్ 217

చ. కలయఁగ మంచిలగ్న మిది గట్టిగ నే గడె లెన్నియయ్యెనో
తెలిపెద నంచు నోర్తుఁ జనుదేర దదే మని యోర్తు నెచ్చెలుం
బిలిచెద నంచు నోర్తు నొకనే [illegible] నాఁటటు లేఁగి రింపు [illegible]
చ్చెలియవెంటనే సగము సిగ్గరిగెన్ దరుణీలలామకున్ 218

ఉ. పంచశిలీముఖంబులను బచ్చనివిల్లును బూని యెక్కుసం
ధించుచు నిర్వ్యరం బెనఁచి నెమ్మిఁగరంచుకడంకఁ జూడుమీ
యుంచు గవాక్షసీమ నపు డాయెలతెమ్మరఁ గూడి వేడుకన్
బొంచులునూడఁగాఁ దొణఁగెఁ బో మకరాంధకుఁడు గానకుండఁగన్ 219

తే. పతియు సతి కేలుపట్టినపట్టు [illegible]డక
పెడమఱల వామకరమునఁ బిరుదుఁ జుట్టి
పట్టి రా నీడ్చి కూర్చుండఁ బెట్టినపుడు
తొడ తొడయుఁ దాఁకఁ దమిసిగ్గు గడకు నూఁక 220

సీ. నెఱికొప్పుఁ గొనగోర నిమిరినయంతనే, తళుకులేముద్దుఁజెక్కిలి చెమర్చెఁ
దళుకులేముద్దుఁజెక్కిలినొక్కినంతనే, వలిగుబ్బచనుఁగవ పులకరించె
వలిగుబ్బచనుఁగవ నలమినయంతనే, నతనాభినీవిబంధంబు ప్రిదిలె
నతనాభినీవిబంధము వంటునంతనే, తను వెల్లఁ బరవశత్వంబు నొందె
తే. నవల జెప్పెడి దేమి యానవరసికుఁడు, తావిచంగావిచక్కెర మోవి గ్రోలి
కుసుమశరుకేళి నేమేమి గుఱుతులిడెనొ, బాలయెఱుంగదు సౌఖ్యాబ్ధిఁ దేలియపుడు

క. గాఢాలింగనవిముఖము, రూఢాంగస్వేదభరము రుంద్ర వ్రీడా
గూఢాపాంగము నగుచు న, వోఢాసంగమము వేడుకొసఁగెం బతికిన్ 223

సీ. వీడుకొప్పునసామ విరిదండ దలి గ్రమ్మ, గమ్మకస్తురిబొట్టు చెమ్మగిల్ల
దనువున మేలూత్రత తావిమాత్రమె చిక్క, జిక్కు చన్నవపయల్ చిక్కువడఁగ
నొసలిపై ముంగురుల్ మసరి ముద్దునటింప, జూ పంతకంతకు సొలపు జూప
జిన్నారిచెక్కులం జెమట జిత్తడినొంద, వందంద యూర్పులు సందడింప
తే. నపుడు సమ్మతి పడివేడ ననగి పెనగి, లోనుగాకుండియును మృగీవిలోలనయన
యతని నానందవార్ధి నోలార్చెనౌర, కలయికల గల్గుహాయిపులకలిమివలన 228

తే. నొక్కపలుమొన బలుమొలనొక్క నేర్పు, నంటి గోరులచే గళలంట నేర్పు
జొక్కబిగిగౌగిలింతలఁ జొక్క నేర్పు, జెలువుడు నవోఢ బ్రౌఢ నా జేయు నపుడు

సీ. జిలిబిలివలినారి మొలకలెమ్మెరలుగ, మ్రానిమేలితావుల ననసరించు
లనదుచేనియ లాని యలరుతుమ్మెద, దిమ్ము జంటచూపులవెనువెంటదిరుగ
జిగురాకుమేతల బొవ గొందుకోయిలల్, పాటల సీటు వెంబడి వెలుంగ
గుల్కుబల్కులముద్దు గుల్కు చిల్కలనేర్పు, పలుకులబెళుకులపజ్జ నిలువ
తే. సతియు బతియును నారామతతుల సతుల
రతుల బెనగిరి చతురత లతిశయిల్ల
దొలుత డము సేచువారలె కొలిచి యుండ
వేడ్కకన్నను మతి వేఱె వేడ్క గలదె 225

క. నెల మసలె నంత గాంతకు, నెలకొనె వేవిళ్ళు పెల్లు నిద్రపు మేనం
దళతళ మని మెయిపూతల, తళతళ నప్పుకొత్త గ్రొత్తధవళిమ దోచెన్ 226

సీ. కలదు లేదో యనుకొను గానఁగ నయ్యె, నొప్పుల నలసత గప్పుకొనియెఁ
గులుకు జన్నుబ్బులు వలుదలై మొలఁగొక్క, నూఁగారు పైఁగప్పునూలుకొనిరు
జక్కటద్దంబుల నెక్కొనెఁ దళినిగ్గు, బడలిక నడుపులఁ గడలుకొనియెఁ
జిట్టాటచెమటల చిత్తడి మెయినిండె, సారెకు నూర్పులు సందడించె
తే. నరుచి గన్పించె నొక చెల్వ మంకురించెఁ
దలులు నమ మయ్యెఁ జిట్టుముల్ దలచు మీఱె
మొలచెఁ గోర్కులు నెమ్మేని నిలిచె నలఁత
నెలఁత కేర్పడెఁ దొలుచూలు నిలుచు నిపుడు. 227

మ. కలుముల్ కన్నులఁ జిల్కుకల్కి మరునిం గన్నట్టిచందాన నా
కలశాంభోనిధివీచికల్ప తరువుం గన్నట్టి యందంబునన్
గలకంఠీకులరత్న మంత శుభలగ్నంబందు నిం పొదంగాఁ
గులదీపం బగునట్టిపట్టిఁ గనె దిక్కుల్ దల్పె బెం పెక్కఁగన్. 228

క. బుధవిభునుతునకుఁ దనయుఁడు, ప్రభవించినసమయమున సుబాలునఁ గురిసెన్
నభమున సుమనోవర్షము, శుభశుభనినదములఁ గ్రిందుకొనె దుందుభులున్. 229

గీ. అపుడు పార్థుఁడు శుభలేఖ ననుప ననుప, మానవిభవుండు శౌరి సమానమాన
వాధినాథులు గొలువంగ నరుగుదెంచె, నెలమితో సుత పాండవు లెదురుకొనఁగ

క. హలి సాత్యకితోడఁ గుతూ,హలియై తనసరస రాఁగ నంగనయును దా
నల బలరిపునుతునగరికి, నలబలము జెలంగ నరిగె హరి గడు వేడ్కన్. 231

క. మన్యునివర్జితుఁడల శత,మన్యుతమాభవుఁడు లోకమాన్యవిపశ్చి
న్మాన్యుల యనుమతి సుతు నభి, మన్యుం డనిపేరు వెట్టె మదిముద మొదవన్. 232

క. చెల్లెలిని మఱఁదికిఁ దే, నల్లునకు ననర్ఘ్యమణిమయాభరణంబుల్
వల్లభయౌఁ దాను యదుకుల, వల్లభుఁ డప్పుడొసఁగె బంధువర్గము మెచ్చన్. 283

తే. కువలయాక్షులు పెనుచు మక్కువలవలన, నేఁటఁ బెరిఁగెడి వాఁడొక్కొ పూఁటఁ బెరిఁగె
మెల్లమెల్లన శైశవ మెల్ల జాఱ, నంద యౌవన మారాజనందనుండు. 284

సీ. మనుమార్గమున భూమి మనుమార్గమంతయు, స్థిరబుద్ధియగు యుధిష్ఠిరుఁడు దెలుపఁ
బాటవనద్వైరిపాటనక్రియ మెల్ల, దనవర్తితుఁడు వృకోదరుఁడు దెలుప
రంగదుత్తుంగతురంగాధిరోహము, ద్దండబాహుఁడు నకులుండు దెలుప
సురభిరతుణకీర్తి నఖిలదిఙ్మండలుం డగుతఁ సుజన్ముఁడు దెలుప

తే. వివిధకోదండపాండిత్యవిలసనంబు, తాను దెలుపంగ నేర్చినతనయుఁ డప్పుడు
సేవ సేయఁగ సంతతశ్రీ దెలుంగ, నిరయఁడలరారె శౌర్యతవిజయుఁడగుచు. 285

క. శ్రీరాజిలు రఘునాథో, ర్వీరమణుని పేరఁ జెలఁగు విజయవిలాసం
బారోగ్యభాగ్యసంపత్, సారస్వతజయము లొసఁగుఁ జదివిన వినినన్. 286

—— ఆశ్వాసాంతము ——

ఉ. శ్వేతగశైలలాంఛన విశిష్టగ శుభ్రయశోవిశాల ధా
రాళగళన్మదద్విరదరాజినిరాజితభాంగణా రఘూ
త్తాలగరిష్ఠదానపదవీపరితోషిత శాలగౌతమీ
చోళకవిద్విజస్తుతవచోలగ చోలగమానభంజనా. 287

స్రగ్విణి. దుగ్ధవారాశిదోద్యోతికీర్తి సుధా. భుగ్గరీణామనాగోభగవర్తి దయా
దృగ్గతాశేషధాత్రీ మరున్నిస్సృతా, స్నిగ్ధసారస్వతస్నిద్ధసారస్వతా. 288

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణ వరప్రసాదలబ్ధప్రసిద్ధసారస్వతసుధాసారజనిత
యశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్య తనయ వినయధురీణ సకల
కళాప్రవీణాచ్యుతేంద్రరఘునాథభూపాలదత్తహాటకముస్త
కటకవిరాజమాన వేంకటకవిరాజప్రణీతంబయిన
విజయవిలాసంబను మహాప్రబంధంబునందుఁ
సర్వంబును తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీసీతారామాంజనేయ ముద్రాక్షరశాల రాజమహేంద్రవరము.


పూర్వకవుల పద్యకావ్యములు.



వైజయంతీవిలాసము

అను

(విప్రనారాయణ చరిత్రము).



సారంగు తమ్మయామాత్య విరచితము రు 0—12—0.

స్వారోచిష

మనుచరిత్రము



అల్లసాని పెద్దనకవి విరచితము రు 1—0—0.

ప్రభావతీప్రద్యుమ్నము



పింగళి సూరనార్య ప్రణీతము రు 1—0—0.

కొండపల్లి వీరవెంకయ్య, బుక్ సెల్లర్, ఇన్నిసుపేట, రాజమండ్రి.